ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com









సంపుటి-1 | సంచిక - 94 | శుక్రవారం 2 జనవరి 2026 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

# 2026 లక్ష్యం

# హ్యాపీ ఏపీ

## 2025లో కూటమికి మరచిపోలేనన్ని విజయాలు సొంతం..

## వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కై సమష్టిగా అడుగులు వేద్దామని పిలుపు..

## ప్రజలకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన చంద్రబాబు

**అమరావతి (తెలుగోడు), జనవరి 1 :**

రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రప్రజలకు 2026 సంవత్సరంలో రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం చేరుకోవడంలో ఈ ఏడాది మరెన్నో అడుగులు పడాలని ఆకాంక్షించారు. 2025లో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాల్ని అందించిందన్నారు. ఎన్నో మైలురాళ్లను చేరుకుందని.. అనేక సంక్షేమ, అభివృద్ధి పనులకు నాంది పలికిందని గుర్తు చేశారు. ఇది ఒక సంవత్సరం కాదు.. నాటి విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు అని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలు, సమస్యలు, సవాళ్లను అధిగమించా మని చెప్పారు. 2026లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగనుందన్నారు. ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని చెప్పారు.మరోవైపు సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో 2026లో తొలిసూర్యోదయం అరకు లోయ నుంచి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. అరకు లోయలో సూర్యోదయం వీడియోలు సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిబద్ధులైన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, వారి నేతృత్వంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంత్రివర్గ సహచరులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు (మిగతా 2లో)

### జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా

# స్కూళ్ల ఆధునీకరణ

## కొత్త ఏడాదిలో సకల సౌకర్యాల కల్పన

## రాష్ట్రంలో 935 పాఠశాలలకు మహర్దశ




**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 1 :**

ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రధాని మోడీ కొత్త సంవత్సరం ప్రారంభవేళ గుడ్ న్యూస్ చెప్పారు. ముఖ్యంగా అరకొర వసతులతో ఉన్న స్కూళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు ఈ కొత్త ఏడాదిలో సకల వసతులు కల్పించడమే కాకుండా జాతీయ విద్యావిధానం ప్రకారం నాణ్యమైన విద్య అందించేలా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఓ కీలక పథకంలో వీరిని భాగస్వాములు చేయబోతున్నారు. ఈ మేరకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో జరిగిన భేటీలో మోడీ ప్రకటన చేశారు.ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ)గా అభివరి?స్తున్న కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా వివిధ రాష్ట్రాల్లోని పలు స్కూళ్లను తాజాగా ఎంపిక చేశారు. ఇందులో భాగంగా ఏపీలో ఏకంగా 935 స్కూళ్లను కేంద్రం ఎంపిక చేసింది. పీఎం శ్రీ పథకంలో భాగంగా ఆయా స్కూళ్లలో (మిగతా 2లో)

### కొత్త ఆశలతో..

# కొత్త ఏడాదిలోకి

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముర్ము, మోడీ



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 1 :**

పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.ఈ నూతన సంవత్సరం (మిగతా 2లో)

### నేటి నుంచి జిల్లాల వారిగా

# పాస్ పుస్తకాల పంపిణీ

- శుక్రవారం నుంచి పాస్‌పుస్తకాల పంపిణీకి శ్రీకారం..
- మండలాల వారీగా ఇవ్వనున్న షెడ్యూల్..
- రెవెన్యూ క్లినిక్‌లు అన్ని జిల్లాల్లో విస్తరించి భూ సమస్యలకు పరిష్కారం ..
- సమస్యలు పరిష్కారం అవ్వడంతో పాటు తప్పు చేసిన వారిని శిక్షిసాం..
- ఈ సంవత్సరం భూమి నామ సంవత్సరంగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ వెల్లడి..




**అమరావతి (తెలుగోడు), జనవరి 1 :**

పాస్ పుస్తకాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం నుంచి జిల్లాల వారిగా పాస్ పుస్తకాలను అందజేస్తామని ప్రకటించారు. ఆయా మండలాల వారీగా ఓ షెడ్యూల్ ఇస్తామని స్పష్టం చేశారు. ఆ పాస్ పుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే తెలియ చేయాలని, ఇంటికి వచ్చి అధికారులు సరి చేస్తారని చెప్పుకొచ్చారు. రెవెన్యూ క్లినిక్‌లు అన్ని జిల్లాల్లో విస్తరించి భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని వివరించారు. ఈ సంవత్సరం భూమి నామ సంవత్సరంగా ఉంటుందని వెల్లడించారు. (మిగతా 2లో)

### తిరుమలలో

# పెరిగిన రద్దీ

## మూడోరోజూ కొనసాగిన వైకుంఠ దర్శనాలు



**తిరుమల (తెలుగోడు), జనవరి 1 :**

తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. అలిపిరి వద్ద వాహనాలు రద్దీగా మారాయి. కొత్త సంవత్సరం కావడంతో కొండపైకి వేలాదిగా భక్తులు తరలిచ్చారు. శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న ప్రారంభమైన వైకుంఠద్వార దర్శనాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. మొదటి 3 రోజులు ఈ-డిప్ దర్శన టోకెన్లు కలిగిన భక్తులను అనుమతించారు. వారిని శిలా తోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల నుంచి టోకెన్లను స్కాన్ చేసి దర్శన క్యూలైన్లలోకి అనుమతించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. ఇప్పటివరకు 1,77,337 మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ-డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులను శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించేందుకు వీలుగా అక్టోపస్ భవనం పాయింట్ నుంచి సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు.

### తిరుమల లడ్డూకు భలే గిరాకీ

గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్టలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

### ఆగస్టు 2027న పట్టాలపైకి

# తొలి బుల్లెట్ రైలు

## ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ లోకి భారత్ మొట్టమొదటి బుల్లెట్ రైలు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 1 :**

భారత్ లో తొలి బుల్లెట్ రైలు పట్టాలపైకి పరుగులు తీసేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ ఏడాది దీనికి సంబంధించిన కార్యక్రమాల్ని శరవేగంగా పూర్తి చేసేందుకు రైల్వేశాఖ అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో బుల్లెట్ ట్రైన్ ఎప్పుడు ప్రారంభం కాబోతోంది, ఏయే రూట్లలో ముందుగా ప్రయాణం సాగించబోతోందన్న కీలక వివరాల్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష?వ్ ఇవాళ అధికారికంగా వెల్లడించారు.ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్‌లో భారతదేశపు మొట్టమొదటి బుల్లెట్ రైలు ఆగస్టు 15, 2027న ప్రారంభిస్తామని రైల్వేమంత్రి అశ్వినీ వైష?వ్ తెలిపారు. అనంతరం దశలవారీగా సూరత్ నుండి బిలిమోరా వరకు విస్తరిస్తామని ఆయన వెల్లడించారు. సూరత్-బిలిమోరా మధ్య మొదటి దశ 2027లో ప్రారంభమవుతుందని రైల్వే మంత్రి తెలిపారు. తరువాత వాపి-సూరత్, వాపి-అహ్మదాబాద్, థానే-అహ్మదాబాద్ అలా సాగుతూ.. 2029 నాటికి పూర్తి ముంబై-అహ్మదాబాద్ మార్గంలో బుల్లెట్ రైలు పరుగులు తీస్తుందన్నారు.ముంబై నుంచి అహ్మదాబాద్ మధ్య మొత్తం 508-కి.మీ బుల్లెట్ ట్రైన్ కారిడార్ జపనీస్ షింకన్‌సెన్ టెక్నాలజీతో రూపొందిస్తున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. అలాగే బుల్లెట్ రైలు 320 కి.మీ.వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో ముంబై-అహ్మదాబాద్ ప్రయాణాన్ని రెండు గంటల కంటే తక్కువకు ఇది తగ్గిస్తుందన్నారు. 2029 నాటికి కారిడార్ మొత్తం పూర్తిగా రాకపోకలకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఇప్పటికే (మిగతా 2లో)

# అమరజీవి జలధారలు

- గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట' ..
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం..
- పల్లె పండగ 2.0 ద్వారా రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు..
- మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత లక్ష్యం..
- 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు ..
- డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల..



**అమరావతి (తెలుగోడు), జనవరి 1 :**

గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ (మిగతా 2లో)

# ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు

**రాజకీయ మనుగడ కోసం జలవివాదం...**

**వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ..**

**బిఆర్ఎస్ హయాంలో నీటి వాటాలువదులుకున్నారు...**

**కెసిఆర్, హారీష్ రావుల సంతకాలు బయటపెడతా..**

**కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారు...**

**తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు..**

**అసెంబ్లీలో ఆరోగ్యకరమైన చర్చకు రావాలి...**

**'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్..**

**మీడియాతో సిఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి...**

**హైదరాబాద్ (తెలుగోడు), జనవరి 1 :**

పాలమూరు సహా అనేక విషయాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు.నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తల వదిలేసి తోక దగ్గర నీళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్ల శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్



కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిసున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్ధాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు' అని సీఎం విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమిషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమిషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొం దించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలు కుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

# అమరజీవి జలధారలు

(మొదటి పేజి **(తరువాయి)**)

ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

## స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి



**న్యూ ఢిల్లీ, (తెలుగోడు), జనవరి 1 :**

నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు-జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

## కూటమి ప్రభుత్వంపై

# కెసి ఆర్ అక్కసు

## చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా

## కెసిఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం

**అమరావతి (తెలుగోడు) జనవరి 1 :**

కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం - 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం



లేకుండా చేశారని ÷ర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

## భారత సార్వభౌమాధికారాన్ని

# తక్కువ చేసే యత్నం

## చైనా తీరుపై మండిపడ్డ అసదుద్దీన్

**హైదరాబాద్ (తెలుగోడు), జనవరి 1 :**

భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఆ



వ్యాఖ్యలను ఖండించాలని, మూడవ దేశం జోక్యం చేసుకోలేదన్న విషయాన్ని చెప్పాలని ఓవైసీ కోరారు.

# 2026 లక్ష్యం హ్యాపీ ఏపీ

(మొదటి పేజి **(తరువాయి)**)

చెప్పారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అందరం సమష్టిగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన రథం సక్రమ మార్గంలో పరుగులు తీయడంలో భాగస్వాములైన చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ముఖ్యకార్యదర్శులు, హెచ్ ఓ డీలు, జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఇతర ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు, జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మేలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అందరూ మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల ప్రమోషన్లు పొందిన ఐఏఎస్ అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమైన డీజీపీ, ఏడీజీ, ఐజీలు, రేంజ్ డీఐజీలు, సిటీ పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఏఎస్పీలు, డివిజన్, సర్కిల్ అధికారులు, ఎస్సైలు, కానిస్టేబుల్స్, రిజర్వ్, బెటాలియన్ సిబ్బంది, హోమ్ గార్డులకి మనస్ఫూర్తిగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విపత్తు నిర్వహణ దళాలు, అగ్నిమాపక సిబ్బందికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

# స్కూళ్ల ఆధునీకరణ

(మొదటి పేజి **(తరువాయి)**)

అభివ ృద్ధి పనులు చేపట్టడంతో పాటు ఇతర విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నారు. దీంతో కొత్త ఏడాదిలో ఆయా స్కూళ్లలో చదువుతున్న విద్యార్థుల పంట పండబోతోంది.ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ, జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దడం, ప్రాథమిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే పీఎం శ్రీ పథకం ప్రధాన లక్ష్యమని ప్రధాని మోడీ ప్రకటించారు. రాష్ట్రాల సీఎస్ లతో జరిగిన భేటీలో పాల్గొన్న మన రాష్ట్ర సీఎస్ విజయానంద్ దీనిపై అనంతరం కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద 935 ప్రభుత్వ పాఠశాలలు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా స్కూళ్లను మెరుగైన రీతిలో అభివ ృద్ధి చేయడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన, డిజిటల్ సాంకేతికతతో కూడిన విద్యను అందిస్తామని ప్రకటించారు.

# కొత్త ఏడాదిలోకి

(మొదటి పేజి **(తరువాయి)**)

కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలని.. మరింత బలైమన, సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నట్లు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నట్లు -ప్రధాని మోదీ వెల్లడించారు. అలాగే పలువురు కేంద్రమంత్రులు తమ సందేశాన్ని తెలిపారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పాస్ పుస్తకాల పంపిణీ

(మొదటి పేజి **(తరువాయి)**)

సమస్యలు పరిష్కారం అవ్వడంతో పాటు తప్పు చేసిన వారిని శిక్షిస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సరం వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 5 రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు నూతన సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తొలి సంతకం చేశారు. మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగించినట్లు మంత్రి చెప్పారు. ప్రైవేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు దానిని సుమోటోగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధించిన పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశించారు. రైతులు, భూ యాజమానుల హక్కులను రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అన్నారు.

# తొలి బుల్లెట్ రైలు

(మొదటి పేజి **(తరువాయి)**)

బుల్లెట్ రైలు మార్గం 2025 డిసెంబర్ నాటికి 55 శాతం పూర్తయిందని, 330 కి.మీ మేర వయాడక్ట్‌లు, 408 కి.మీ. మేర పిల్లర్లు, 17 నది వంతెనలు పూర్తయ్యాయి. మహారాష్ట్రలో బీకేసీ-షిలాటా సొరంగంలో 5 కి.మీ.ల టన్నెలింగ్ పనులు, 235 కి.మీ.ల పొడవునా 4.7 లక్షల శబ్ద అడ్డంకులు తొలగించడం వంటి పనులు పూర్తవుతున్నాయి. ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టుపై రూ.858 బిలియన్లు ఖర్చుచేసినట్లు రైల్వే మంత్రి తెలిపారు.

## ముంబైలో భారీగా

# బంగారం స్వాధీనం

## ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కిలోల బంగారం పట్టివేత



**ముంబై (తెలుగోడు) జనవరి 1 :**

నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.



విద్యార్థినీ విద్యార్థుల మధ్య కేకు కట్ చేస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్ రెడ్డి

## నూతన సంవత్సరంలో ప్రజలకు మంచి జరగాలి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు ..

**పామిడి(తెలుగోడు), జనవరి 1:**
నూతన సంవత్సరంలో ప్రజలకు మంచి జరగాలని అధికారులు, రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. 2025కి టాటా చెబుతూ 2026వ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి నుండే యువత ఒకరికొకరు శుభాకాంక్షలను తెలుపుకున్నారు. పట్టణంలోని బేకరీస్ ముంగిటకు యువత పెద్దఎత్తున చేరుకోవటంతో ఆయాప్రాంతాలు కిటకిటలాడాయి. ఎక్కడచూసినా యువత నూతనోత్సహంతో కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులను కట్ చేసుకొని ఒకరికొకరు పంచుకుంటూ శుభాకాంక్షలను తెలుపుకుంటూ చేసుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి.
శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల మధ్య సీఈఓ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి కేక్ కట్ చేశారు. దేశానికి అనేక సేవలందించిన మహోన్నతులను కోల్పోయామని యువత, విద్యార్థులు వారి ఆశయాలను గుర్తించుకుంటూ నూతన సంవత్సరంలో ఒక గొప్ప విజన్ తో బాధ్యత గల పౌరులుగా ఎదుగుతూ సమాజాభివృద్ధికి పాటుపడుతూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## కణేకల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వైఎస్ఆర్సీపి శ్రేణులు ..

**కనేకల్(తెలుగోడు), జనవరి 1:**
ఆంగ్ల దిన నూతన సంవత్సర శుభాకాంక్షలు పురస్కరించుకొని గురువారం మండలంలో వైఎస్ఆర్సీపి శ్రేణులు ఘనంగా నూతన సంవత్సర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ముందుగా ప్రియతమ నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సీపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్టేట్ జాయింట్ సెక్రెటరీ విశ్వనాథరెడ్డినికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపి కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి,వైఎస్ఆర్సీపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్ రెడ్డి,ఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్ప చౌదరి,వైఎస్ఆర్సీపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, బీసీ సెల్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి హల్లి నాగరాజు, వేమన, నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి, మక్బుల్ బాష,, ముత్తు, ఉడేగోళం లాల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్సీపి రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డిని కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కనేకల్ వైఎస్ఆర్సీపి నాయకులు

## ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు

**గుత్తి(తెలుగోడు), జనవరి 1:**
గుత్తిలో గురువారం నూతన సంవత్సర వేడుకలను గుత్తి మండల ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా అసోసియేషన్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తి ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి హాజరయ్యారు. అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షులు నాగరంగా రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీపీ కే కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అసోసియేషన్ సభ్యులు పిల్లల భవిష్యత్తు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ వారు ఉన్నత స్థితికి మరింత బాధ్యతగా పనిచేసే వచ్చే సంవత్సరంలో మెలుగైన ఫలితాలను సాధించడానికి బాధ్యతగా పనిచేయడం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



అసోసియేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## విద్యార్థికి నిత్యసురభి ఆర్థిక సాయం

**అనంతపురం రూరల్(తెలుగోడు), జనవరి 1:**
విద్యార్థి విష్ణువర్ధన్‌కి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి .డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆర్థిక సహాయం అందించారు. నగర శివారు ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ ఎంఎస్సీ చదువుతున్నాడు. ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విద్యార్థికి రూ.5 వేల నగదుతో పాటు నూతన దుస్తులు, పోటీ పుస్తకాలు అందించారు. ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ తన తల్లి శ్రీమతి రత్నాదేవి పుట్టినరోజు సందరరేగా ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలతో విద్యార్థికి చేసిన సహాయం మరువలేనిదన్నారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించి తన లాంటి విద్యార్థులకు సహాయం చేసే స్థాయికి ఎదగాలన్నారు.
ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ఏకాగ్రతతో నిదానముగా వాహనాలు నడపాలని, రోడ్డుపై వెళ్లి వచ్చే సమయంలోనూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. దేవుడు మనకు ఇచ్చిన ఈ జీవితాన్ని సద్వినియోగం చేసుకునేలా మలచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.




విద్యార్థి విష్ణువర్ధన్‌కి దుస్తులు అందిస్తున్న నిత్యసురభి ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి .డాక్టర్. ఎస్. నిర్మలమురళి

# నిరసన దీక్ష ప్రజల బాగు కోసమే..

### నా జీవితం తాడిపత్రి ప్రజలకే అంకితం..
### మునిసిపల్ ఛైర్మెన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..

**తాడిపత్రి(తెలుగోడు), జనవరి 1:**
మాజీ శాసనసభ్యులు, మునిసిపల్ ఛైర్మెన్ జేసీ ప్రభాకర్రెడ్డి నూతన సంవత్సరం వేళ వినూత్న కార్యక్రమం చేపట్టారు. గురువారం ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. గాంధీ సర్కిల్ వద్ద కూర్చొని తన పనితీరుపై అభిప్రాయం చెప్పాలంటూ, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ దీక్షకు దిగారు. ఈ దీక్ష తాడిపత్రి ప్రజల బాగు కోసమేనని, తన జీవితం తాడిపత్రి ప్రజలకే అంకితమని తెలిపారు. మున్సిపాలిటీ పనితీరు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై ప్రజల నుంచి నేరుగా సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మున్సిపల్ ఛైర్మెన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభిప్రాయాల ఆధారంగా తాడిపత్రి అభివృద్ధికి అవసరమైన అంశాలపై కార్యాచరణ రూపొందిస్తామని మున్సిపల్ ఛైర్మెన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.
మనం మన ఊరిని నందనవనంగా చేసుకుందామన్నారు. తనకు కోపం ఎక్కువయని, అందరినీ తిడతానని, నాకు కొన్ని లక్షణాలు ఉన్నాయని చాలామంది అంటుంటారన్నారు. తాను లోపల ఒకటి ఉంచుకొని బయటకు ఒకటి మాట్లాడే వ్యక్తిని కానని, ఏదైనా ఉన్నది ఉన్నట్టుగా నిజాయితీగా మాట్లాడుతానని, అందరికీ సహాయం చేయాలని, అందరూ బాగుండాలని కోరుకుంటానని, ఎవరికి కూడా చెడు జరగాలని కోరుకోనన్నారు. అయినా చాలా సార్లు ప్రజలు తనను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని, తన కోపాన్ని అహంకారంగా భావిస్తున్నారన్నారు. వాస్తవానికి తన కోపం ప్రజలు వృద్ధిలోకి రాకుండా తప్పుతారేమో అనే ఆవేదన మాత్రమే ఉందన్నారు.
తనకు అబద్ధాలు చెప్పడం అసహ్యమని, మీకు బాధ కలిగినా సరే, నేను నేరుగా నిజం మాట్లాడుతానన్నారు. తన ఉద్దేశం ఎప్పటికీ చెడ్డది కాదని, నిజాన్ని నిజంగానే చెప్పడం ఇష్టమన్నారు. తన కోపం ప్రేమ కంటే తక్కువ కాదని, తాను నిజంగా ప్రేమించే, తాను పట్టించుకునే వాళ్ళపైనే తనకు కోపం వస్తుందన్నారు. ఎందుకంటే తన కోపం వెనుక నావాళ్ళను కోల్పోతానేమో, నా వాళ్ళు నష్టపోతారేమో అన్న భయం దాగి ఉంటుందన్నారు. దురదృష్టవశాత్తు చాలా మంది నా మనసులోని నిజాన్ని చూడలేరని, అందరూ తన కోపాన్నే చూస్తారు తప్ప, తన ఉద్దేశాన్ని గాని, తన ప్రేమను గాని చూడలేక పోతున్నారన్నారు. తన శేష జీవితం తాడిపత్రి ప్రజలకే అంకితమని, తనతో ఏకీభవిస్తే సెల్ నెంబర్ 9177433002 కు మేసేజ్ చేసి అవును అని టైపు చేసి, లైక్ చేయండని కోరారు.

**పట్టణ పరిశుభ్రతకు సూచనలు..**
మీ ఇంటి ముందు రోడ్డును శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజిలో ప్లాస్టిక్, స్పూన్లు, గ్లాసులు, మీ శానిటరీ నాప్కిన్స్, చిన్నపిల్లల డైపర్స్, సోప్, షాంపు పాకెట్స్ వేయవద్దని, అండర్ గ్రౌండ్ డ్రైనేజిలో మీ గిన్నెలు కడిగిన. స్నానం చేసిన, దుస్తులు ఉతుక్కున్న నీళ్ళు, టాయిలెట్స్ నీళ్ళు మాత్రమే వెళ్లాలన్నారు.
మీ చేతనైతే మీ ఇంటి ముందు ఒక చెట్టు నాటండని, మీ విధిలో కమిటీగా ఏర్పడి మీ విధిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణంలో చెత్తను ఊడ్చేందుకు ప్రస్తుతం ఎవరు రావడం లేదని, భవిష్యత్తులో కూడా ఎవరు రారని, మీ పిల్లలకు చాలా కష్టాలు వస్తాయన్నారు. రోడ్లపైన వాహనాలను నిలపవద్దని, ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. ఇవన్నీ మనం చేయడానికి పైసా ఖర్చు కాదన్నారు.
భావితరాల కోసం ఖచ్చితంగా పాటించాల్సిందే అన్నారు. మీ అందరి సహాయంతో మన ఊరిని బాగు చేసుకుందామున్నారు. ఇవన్నీ పాటిస్తే మన తాడిపత్రి నందనవనంగా మారుతుందన్నారు. మీ అందరికోసం తాను ఎల్లప్పుడూ పరితపిస్తూ ఉంటానని మునిసిపల్ చైర్మెన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

# వైసీపీ శ్రేణులు మధ్య పెమ్మక చెన్నకేశవరెడ్డి జన్మదిన వేడుకలు

### పెమ్మక ఉన్నత పదవులను అధిరోహించాలి ..

**పామిడి(తెలుగోడు), జనవరి 1:**
వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, గుత్తి మార్కెటుయార్డు మాజీ ఛైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గురువారం పట్టణంలోని ఆయన స్వగృహం, శ్రీసాయి ఫర్టిలైజర్ షాపు వద్ద వైసీపీ శ్రేణులు అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు అభిమానులు పెద్దఎత్తున బాణాసంచా పేలుస్తూ పెమ్మక చెన్నకేశవరెడ్డిని సత్కరిస్తూ కేకులను కట్ చేయిస్తూ జన్మదిన శు భాకాంక్షలను తెలియజేశారు. ఈసందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రజలు కార్యకర్తలు ఎలాంటి సమస్యలను తీసుకెళ్ళినా తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ కార్యకర్తల సంక్షేమానికి పాటుపడుతున్నారని తెలియజేస్తూ పెమ్మక చెన్నకేశవరెడ్డికి దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనసూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు. పెమ్మక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ శ్రేణులు అభిమానులే మాకు కొండంత అండ అని రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఆహర్నిశలు శ్రమించి జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా వై.వెంకట్రామిరెడ్డిని గుంతకల్లు ఎమ్మెల్యేగా చేస్తామని శపథం చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ నాగూర్ ఈశ్వరరెడ్డి, నాయకులు అనుంపల్లి సూరి, మహేశ్వరరెడ్డి, అనుంపల్లి నారాయణస్వామి, తలారి నరసింహ, రామచంద్ర, జనార్ధనరెడ్డి, మునగల రంగనాయకులు, పి.కొండాపురం ఖాసీం, నరసింహా, జమ్మన్న, దేవరాజ్, రామ్మోహనరెడ్డి, రజాక్, చంద్రశేఖరరెడ్డి, ఆపార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



పెమ్మక చెన్నకేశవరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న వైసీపీ శ్రేణులు

# మంత్రి కేశవ్, ఎంపి అంబికాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### కనేకల్ మండల్ల టిడిపి నాయకులు ..
### ఎంపి అంబికా లక్ష్మీనారాయణను కలిసిన కురుబ సంఘం నాయకులు ..

**కనేకల్(తెలుగోడు) జనవరి 1:**
ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గురువారం రాయదుర్గం నియోజకవర్గం సభ్యులు కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉరవకొండ శాసనసభ్యులు,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యవల కేశవ్ స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు కనేకల్ మండల టిడిపి నాయకులు రాయదుర్గం వెళ్లి అక్కడ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని హానకన హాల్ గ్రామానికి చెందిన కురబ కులస్తులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్.కె మల్లికార్జున,కనేకల్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ వాల్మీకి నాగార్జున, సీనియర్ నాయకులు వన్నూరు స్వామి, యోగేష్,హనుమప్ప,సిద్ధారెడ్డి, వాల్మీకి ధనంజయ, తెలుగు యువత అధికార ప్రతినిధి విజయ్, వాల్మీకి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంజిబాబు, గ్రామ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు లింగారెడ్డి, బాలక ృష?,డీలర్ మారెప్ప,లు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ను కలిసి బుక్స్, పెన్,శాలువా, బొకేలతో ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన కనేకల్ మండల టిడిపి అధ్యక్షుడు వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర సగర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాష్ట్ర పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కలేకుర్తి లాలెప్ప ఆది బసవరాజు పిటి రమేష్ శరబన్న గౌడ్ జై రామ్ చౌదరి చాంద్ బాషా వెంకటేష్ చౌదరి మాబు సాబ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి ఫయువుల కేశవులును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు మండల టిడిపి నాయకులు





రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులుకు ఆంగ్ల దిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండల టిడిపి నాయకులు.
పార్లమెంట్ శాసనసభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపిన హనకన్ హాల్ కురబ కులస్తులు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

## దూదేకుల సేవా సంఘం కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**తాడిపత్రి(తెలుగోడు), జనవరి 1:**
స్థానిక పుట్లూరు రోడ్డులోని నూర్ బాషా దూదేకుల సేవా సంఘం కార్యాలయంలో గురువారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నూర్ భాషా దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు డీ.కే. హుస్సేన్ పీరా సంఘం సభ్యుల నడుమ కేక్ కట్ చేసి, ఈ నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు చేకూరి, విజయాలు సాధించాలని, అనంత కరుణామయుడైన అల్లాహ్ రసూలుల్లా వారిని ప్రార్థిద్దామన్నారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా దూదేకుల సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ప్రతాప రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## ప్రతాపరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు

**తాడిపత్రి(తెలుగోడు), జనవరి 1:**
స్థానిక పుట్లూరు రోడ్డులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాపరెడ్డి స్వగృహంలో గురువారం భారతీయ జనతా పార్టీ నేతలు న్యాయవాది పివి ప్రతాపరెడ్డికి నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రముఖులు, స్నేహితులు, బంధువులు భారీగా తరలివచ్చి పివి ప్రతాపరెడ్డికి పూలమాలలు వేసి, పుష్ప గుచ్చాలు అందజేసి ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనను కలిసిన బీజేపీ శ్రేణులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు పివి ప్రతాపరెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



జర్నలిస్టులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఏఎస్పీ


## జర్నలిస్టులతో కలిసి కేక్ కట్ చేసిన ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి

**తాడిపత్రి(తెలుగోడు), జనవరి 1:**
తాడిపత్రి పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి గురువారం తాడిపత్రి జర్నలిస్టలతో కలిసి న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఎస్పీ రోహిత్ కుమార్, రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డిలు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం నందు తాడిపత్రి జర్నలిస్టులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టులతో కలిసి న్యూ ఇయర్ వేడుక జరుపుకోవడంపై ఏఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి రిపోర్టర్లు కన్నా, మధు, రాంమోహన్ రెడ్డి, దిలీప్, సుబ్బారెడ్డి, రంగ నాయకులు, నాగరాజు, రాము, పుల్లయ్య, అనిల్, ప్రసాద్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైల్వే గేట్ మరమ్మతులు ప్రారంభం

**యాడికి(తెలుగోడు), జనవరి 1:**
యాడికి మండల పరిధి లోని రాయలచెరువు.యాడికి రైల్వే గేటు మరమ్మతు పనులు రైల్వే అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వే క్రాసింగ్ గేట్ , రాయలచెరువు గేట్ నెం. 171 నిర్వహణ పనులు నిమిత్తం రైల్వే కిలోమీటర్ 390/20-24 డిఎన్ఎల్ వద్ద ఉన్న రైల్వే క్రాసింగ్ గేట్ నంబర్ 171కి అత్యవసరంగా మరమ్మతులు రైల్వే సిబ్బంది చేయనున్నారన్నారు. నేటి నుండి ఈనెల ఆరవ తేదీ వరకు ఈ పనులు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ ఎల్సి గేట్ రోడ్డు ట్రాఫిక్‌ను మూసి వేస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదు రోజులు ట్రాఫిక్‌ను రాయలచెరువు-వేమలపాడు-పెద్దపేట బైపాస్ రోడ్ ద్వారా మళ్లింపు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనులు పూర్తి చేయడానికి అందరూ సహకరించవలసినదిగా తాసిల్దార్ ప్రతాపరెడ్డి కోరారు

## నేడు గుండ్లపల్లికి మంత్రి కేశవ్, జిల్లా కలెక్టర్ రాక



**బెళుగుప్ప(తెలుగోడు), జనవరి 1:**
బెళుగుప్ప మండలం పరిధిలోని గుండ్లపల్లికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శుక్రవారం రానున్నట్లు తహసిల్దార్ అనిల్ కుమార్, టీడీపీ మండల నాయకులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గుండ్లపల్లి గ్రామంలో నేడు 10 గంటలకు కళ్యాణమండపంలో జరగబోవు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొంటారన్నారు. కావున ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొనాలని వారు కోరారు..



జయప్పను సన్మానించిన యూటీఫ్ నాయకులు

## ఘనంగా క్లాస్ వన్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప జన్మదిన వేడుకలు

**రోళ్ల(తెలుగోడు), జనవరి 1 :**

మడకశిర మండలం గుండుమల గ్రామపంచాయతీ గుండుమల గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యుడు ప్రియ సోదరుడు కాంట్రాక్టర్ గుండుమల జయప్ప జన్మదినం సందర్భంగా వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఆదర్శ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, గుండుమల చంద్రప్పను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఫ్) నాయకులు పూలమాల శాలువాతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే. భూతన్న, కార్యదర్శి డి. నరసింహప్ప ,మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప, వై. జోగప్ప, గుడిబండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ. శివనాయక్, జి.ఎల్. కదురన్న తాలూకా సమన్వయకర్త టీ. మూడ్లగిరియప్ప, నరసింహారాజ్, నంజప్ప, మహంతేష్ , బి. ఈశ్వర్, వెంకటరమణ నాయక్, గుణేహళ్ళి హనుమంత రాయప్ప, వి. హనుమంతరాయ్, పాల్గొన్నారు.



వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అధ్యక్షులు గణేష్‌కు సన్మానం చేస్తున్న దృశ్యం

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**అమరాపురం(తెలుగోడు), జనవరి 1:**

అమరాపురం వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో గురువారం జరుపుకున్నారు. డైరెక్టర్ దాదా పీర్ ధనుంజయ సీఈఓ మంజునాథ్ గురుమూర్తి, తిప్పేస్వామి పాల్గొని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్‌కు శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. నూతన సంవత్సర వేడుకలు సందరరేగా కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి టిఎన్యుసి మంజున్న, మర్దనకుంట రవి, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**పోలీసులకు ఫిర్యాదు..**

**తనకల్లు(తెలుగోడు), జనవరి 1 :**



నాగ శిరీష

తనకల్లు మండల మండల పరిధిలోని తవళం రాగినేపల్లి గ్రామానికి చెందిన నాగ శిరీష బుధవారం రాత్రి నుండి కనిపించకుండా పోయినట్లు ఆమె భర్త హరి తనకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కనిపించకుండా పోయిన మహిళకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే సమీప పోలీస్ స్టేషన్ లేదా తనకల్లు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురుపై కేసు

**బత్తలపల్లి(తెలుగోడు), జనవరి 1:**

నూతన సంవత్సర వేడుకల సందరరేగా బత్తలపల్లిలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. గత ఏడాది అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని, ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. బుధవారం అర్ధరాత్రి బత్తలపల్లి ఫోటోలు వద్ద నిర్వహించిన స్పెషల్ డ్రైవ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఆరుగురు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడ్డారు. వారిపై కేసులు నమోదు చేసి, ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు. ప్రజల భద్రతను ద ృష్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



బత్తలపల్లి కూడలిలో స్పెషల్ డ్రైవ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

# సంబరంగా నూతన సంవత్సర వేడుకలు

**బత్తలపల్లి(తెలుగోడు), జనవరి 1:**

మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఏంతో సంబరంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. మండలంలోని దేవాలయాలన్ని భక్తులతో కిటకిటలాడింది. మిత్రులు, బంధువులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేకులు కట్ చేసి పంచుకున్నారు. బత్తలపల్లి పోలీస్ స్టేషన్ నందు నూతన సంవత్సర వేడుకలను ఎస్సై తమ సిబ్బందితోపాటు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేకులను కట్ చేశారు. అనంతరం వీరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పండ్లు, బొకేలు అందజేశారు. వారి చేత కేకులు కూడా కట్ చేయించారు. మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి హాజరై అభిమానులు, కార్యకర్తలు నడుమ నూతన సంవత్సర ఘనంగా జరుపుకున్నారు. మండల నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలవాలు, పూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో పాటు వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోటి సురేష్ కుమార్, కో ఆప్షన్ నెంబర్ కరీం సాబ్, వైఎస్ఆర్సిపి నాయకులు మండల బిసి సెల్ అధ్యక్షులు మందల నరసింహులు, పబ్లిసిటీ వింగ్ కాశప్ప, సంద్ర రామక ృష?, గంటాపురం సాంబ, అప్ప స్వామి, వెంకటరాముడు, ప్రతాప్ రెడ్డి, అక్కిం దామోదర్,



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న పోలీసు సిబ్బంది

బోయ సాంబ, నరసప్ప, నాగరాజు, గవ్వల రమేష్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 31వ రోజు రాత్రి బీసీ యువనేత పామల్ల రమేష్ ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా బత్తలపల్లి వడ్డే కాలనీలో జరుపుకున్నారు. 2026వ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి బత్తలపల్లి మండల ప్రజలందరికీ హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే కాలనీ యూత్ క ృష? మోహన్, ప్రేమ్, చిన్న, సంజీవ రాయుడు, ప్రసాదు, హనుమంతు, రాంబాబు, నాగేంద్ర, జంపుల ప్రకాష్, సాంబ, చైతన్య, లోకేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు
పామల్ల రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకుంటున్న అభిమానులు

# ఘనంగా జడ్పీటీసీ అనంతరాజు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన బెంగళూరు వాటర్ సొల్యూషన్ కంపెనీ ఎండి మంజునాథ్..

**అగళి(తెలుగోడు), జనవరి 1 :**

నియోజకవర్గ కుంచిటిగా వక్కలిగా అధ్యక్షులు, రోళ్ల మండలం జడ్పీటీసీ అనంతరాజు జన్మదిన వేడుకలను అగళి మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అనంతరాజు పేర తయారు చేయించిన భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అందులో భాగంగా మధూడి గొల్లహట్టి గ్రామ నివాసి శ్రీ బాలక ృష్ణ వాటర్ సొల్యూషన్ కంపెనీ (బెంగుళూరు) మేనేజింగ్ డైరెక్టర్ పి.ఆర్ మంజునాథ్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ అనంతరాజుకు శాలువా కప్పిగజమాల పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పి. ఆర్ మంజునాథ్ మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం లోని ప్రజల మన్ననలు పొంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో



అనంతరాజును గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంజునాథ్ తదితర నాయకులు



అనంతరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు

తిరుగులేని నాయకులుగా ఎదుతున్నారని పార్టీ కోసం పనిచేయడానికి ఆ దేవుడు మరింత శక్తిని ప్రసాదించాలని ఆయన మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రార్థించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని జరుపుకోవడానికి ఆ దేవుడు అయనకు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాన్ని కల్పించాలని ప్రార్థించారు.నియోజకవర్గం లో వైఎస్సార్ సి పి లో తనకంటూ ప్రత్యేకతను చాటుకొంటూ అభిమానాన్ని చూరగలుగుతున్నారని పి. ఆర్ మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప,అగళి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయకుమార్,సీనియర్ నాయకులు నాగరాజు, తిమ్మరాయప్ప,రామాపురం శ్రీనివాస్,ఇరిగేపల్లి గిరీష్,గురు లింగప్ప, నవీన్,మధూడి సర్పంచ్ శివకుమార్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న జన్మదిన వేడుకలు

**అమరాపురం(తెలుగోడు), జనవరి 1:**

తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఈరన్న జన్మదిన వేడుకలను గురువారం తన స్వగృహంలో జరుపుకొన్నారు. 5 మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తరలివచ్చి ఆయనకు శు



మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు శాలువాలు పూలమాలతో సన్మానం చేసిన దృశ్యం



మాజీ ఎమ్మెల్యే ఈరన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఆయనకు పూలమాలలు, శాలువాలలో సన్మానం చేశారు. అన్నదానం చేశారు.

# తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**అమరాపురం(తెలుగోడు), జనవరి 1:**

అమరాపురం వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అధ్యక్షులు గణేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తెలుగోడు దినపత్రిక 2006 క్యాలెండర్‌ను వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ డైరెక్టర్ దాదా పీర్, వి. అగ్రహారం పంచాయతీ కో కన్వీనర్ నవీన్ కుమార్, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప. మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా, మాజీ ఎంపీపీ మీనాక్షి



తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా , తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఎస్. సిద్దేశ్వర , మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి



తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

రామిరెడ్డి ఆవిష్కరించారు. సమస్యలను ప్రత్యేకంగా పత్రికలలో రాసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడానికి కృషి చేయాలన్నారు. తెలుగోడు దినపత్రిక భవిష్యత్తులో ప్రజలకు మరింత దగ్గర కావలని, ప్రజల సమస్యలను పత్రికల్లో రాయాలని కోరారు.



యూటీఫ్ క్యాలెండరు, డైరీ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

## 2026 యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**రోళ్ల(తెలుగోడు), జనవరి 1:**

మడకశిర పట్టణం బాలాజీ నగర్‌లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి స్వగ ృహంలో 2026 వ సంవత్సరం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఫ్)డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ తమది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్స్ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే. భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప, వై. జోగప్ప, గుడిబండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ.శివా నాయక్ ,కదురన్న, టీ. మూడ్ల గిరియప్ప, ఉమేష్, ఓబన్న, బి. ఈశ్వర్, వెంకటరమణ నాయక్,సి.పి. రవీంద్ర, హనుమంతరాయ, గుణేహళ్ళి హనుమంతరాయ,దేవరాజు, నవీన్, నరేష్, కె.ఎస్ నాగేంద్ర, బి.వేదాచలం, రవికుమార్,బి ఎస్ రామకృష్ణ, రంగనాథ్, సురేష్, మహంతేష్, దత్తాత్రేయ, నరసింహారాజ్, అశోక్, రమేష్ నాయక్, సూర్యప్రకాశ్, జాబిర్ నాయకులు పాల్గొన్నారు.



యూటీఫ్ క్యాలెండరు డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు

## యుటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజు

**రోళ్ల(తెలుగోడు), జనవరి 1 :**

మడకశిర పట్టణంలోని మడకశిర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2026 డైరీ, క్యాలెండర్లను శాసనసభ్యులు, టి.టి.డి. బోర్డు సభ్యులు, శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం. ఎస్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఉద్యోగికి సమస్య వచ్చిన తన తలుపు తట్టవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే. భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి ఎన్ .మాలింగప్ప, వై.జోగప్ప, గుడిబండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ. శివానాయక్,జి ఎల్ కదురన్న, నాయకులు తాలూకా సమన్వయ కర్త టీ.మూడ్ల గిరియప్ప, ఉమేష్, ఓబన్న, బి. ఈశ్వర్, వెంకటరమణ నాయక్, సి. పి. రవీంద్ర, హనుమంతరాయ, గుణేహళ్ళి హనుమంతరాయప్ప, దేవరాజు, నవీన్, నరేష్, నాగేంద్ర బి వేదాచలం, రవికుమార్, బి.ఎస్. రామకృష్ణ, రంగనాథ్, సురేష్, మహంతేష్ ,దత్తాత్రేయ, నరసింహారాజ్, అశోక్, రమేష్ నాయక్, సూర్యప్రకాష్, జాబీర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అగళి మండల నాయకులు

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీకి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మండల నాయకులు**

**అగళి(తెలుగోడు), జనవరి 1 :**

మడకశిర పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును అగళి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు, ప్రజలు గురువారం మర్యాద పూర్వకంగా కలసి నూతన ఆంగ్ల సంవత్సరం 2026 పురస్కరించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందరరేగా ఇరువురికి పూలమాలలు గజమాలలు, బొకే లు అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్,మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి,సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు కెంచయాదవ్, శివరాములు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్, క్లస్టర్ కో కన్వీనర్ కమ్మరి శివన్న, మండల యూత్ ప్రెసిడెంట్ గోవిందరాజు, మాజీ సర్పంచ్ నందనరాజనపల్లి నింగన్న,సీనియర్ నాయకులు శ్రీనివాసాచార్,జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, మండల బీసీ సెల్ కార్యదర్శి చిక్కన్న,ఇరిగేపల్లి పంచాయతీ కమిటీ అధ్యక్షుడు రెడ్డి,రాజన్న, రామనపల్లి పంచాయతీ కమిటీ అధ్యక్షుడు శివన్న, డాక్టర్ క ృష?ప్ప,మాజీ ఎంపీపీ లు బసవరాజు,నరసింహప్ప, మల్లేష్,నాయకులు వాసుదేవప్ప,కాంతరాజు, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్సీ గుండుమలకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అగళి మండల నాయకులు



టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం. టిడీపీ యువనేత ఇంద్రసేనా రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులును సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## కార్యకర్తలో కిటకిటలాడిన ప్రధాన పార్టీల నేతల ఇళ్లు..

**పెద్దకడబూరు(తెలుగోడు), జనవరి 1:** పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి, చిన్నతుంబళం, కల్లుకుంట, హెచ్ మురవణి, జాలవాడి, కంబళదిన్నె, పెద్దకడబూరు తదితర గ్రామాల్లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని టీడీపీ, వైసీపీ పార్టీలకు చెందిన నాయకులు ఇళ్ళు కార్యకర్తలతో కిటకిటలాడాయి. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొందరు టీడీపీ కార్యకర్తలు నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డిలకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి అనుచరులు టీడీపీ యువనేతలు ఇంద్రసేనారెడ్డి, నీలకంఠ రెడ్డిలకు మండలంలో ఉన్న తిక్కారెడ్డి అనుచరులు పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు. స్థానిక పోలీసు స్టేషన్ లో ఎస్ఐ నిరంజన్ రెడ్డిని కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు, తిక్కారెడ్డి అనుచరులు టీడీపీ నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులును టీడీపీ కార్యకర్తలు పూలమాలలు వేసి సన్మానించారు. చిన్నకడబూరులోని జెడ్పీటీసీ రాజేశ్వరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బసలదొడ్డిలో టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జునను టీడీపీ కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మండల 2026 సంవత్సరమంతా అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జునను సన్మానిస్తున్న దృశ్యం



ఎస్ఐ నిరంజన్ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు



వైసీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలను సన్మానిస్తున్న దృశ్యం. వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్పను సన్మానిస్తున్న దృశ్యం



పోస్టర్లు విడుదల చేస్తున్న ఆదోని జిల్లా సాధన జేఏసి నాయకులు

## ఆదోని జిల్లా ఏర్పాటు కోసం పోరాటం ఉధృతం

**కౌతాళం(తెలుగోడు), జనవరి 1:** ఆదోని జిల్లా ఏర్పాటు కోసం పోరాటం ఉధృతం చేసేందుకు కౌతాళం మండలంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆదోని జిల్లా సాధన జేఏసి నాయకులు నూర్ అహ్మద్ తెలిపారు. కౌతాళం మండల కేంద్రంల ఆదోని జిల్లా ఉద్యమకారులతో చర్చించి కౌతాళంలో కార్యాచరణ ప్రణాళిక రచించాలని సూచించారు. సుగ్గీ వలసలతో మంత్రాలయం నియోజకవర్గ గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్న బాధాకరమైన పరిస్థితి నుండి బయటపడేందుకు, ఆదోని ప్రాంత ప్రజల దుస్థితిని తొలగించేందుకు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు, ఉపాధి అవకాశాలు, జిల్లా ఆసుపత్రి తదితర సౌకర్యాల కల్పన కోసం ఆదోని జిల్లా ఏర్పాటు అత్యవసరం అని నూర్ అహ్మద్ అన్నారు. ఐకమత్యంతో పోరాడి ఈ సంవత్సరం ఆదోని జిల్లా సాధించుకుంటామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం నాయకులు శేషరెడ్డి, ఖాజా, గ్రామస్థులు జేఏసి నాయకులు నరేంద్ర యాదవ్, షకీల్ సద్దాం హుసేన్, కుమార్ పాల్గొన్నారు

# పాతవి గతియించెను – ఇదిగో క్రొత్తవాయెను

## సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు

**పెద్దకడబూరు(తెలుగోడు), జనవరి 1 :** పాతవి గతియించెను, ఇదిగో క్రొత్తవాయెనని లేఖనాలు సెలవించిన విధంగా పాత జీవితాన్ని వదిలి క్రొత్త జీవితాన్ని ఆరంభించాలని సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ రాజేంద్ర రెడ్డి హితవు పలికారు. గురువారం 2026 నూతన సంవత్సర వేడుకలు పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం, హెచ్ మురవణి, జాలవాడి, కంబళదిన్నె, కల్లుకుంట, బసలదొడ్డి, పెద్దకడబూరు గ్రామాలలో ఘనంగా జరిగాయి. పెద్దకడబూరులోని సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిలలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చిలో ఫాదర్ రాజేంద్ర రెడ్డి నూతన సంవత్సర సందేశమిచ్చారు. ప్రతి ఒక్కరూ పాత జీవితాన్ని వదిలి సత్ప్రవర్తన కలిగి క్రీస్తు అడుగు జాడలలో నడచి కొత్త జీవితాన్ని ప్రారంభించాలన్నారు. యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, దయ, జాలి, దాన గుణం వంటి వాటిని అలవరచుకోవాలన్నారు. అనాథలు, అభాగ్యులను చేరదీయాలన్నారు.

### ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న వైసీపీ నేతలు..

నూతన సంవత్సర వేడుకలలో భాగంగా పెద్దకడబూరు గ్రామంలో సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ విజేంద్రరెడ్డి, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప పాల్గొన్నారు. సీఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ రాజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని హితవు పలికారు. క్రీస్తు కృప వలన ప్రతి ఒక్కరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా చర్చిల సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



కొత్త సంవత్సరం సందేశమిస్తున్న సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు



ఆర్సీఎం చర్చిలో నూతన సంవత్సరం సందేశమిస్తున్న ఫాదర్ రాజేంద్ర రెడ్డి



సీఎస్ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ శ్రీవిద్య దంపతులు, ఆర్సీఎం చర్చిలో ఫాదర్ రాజేంద్ర రెడ్డిని సన్మానిస్తున్న వైసీపీ నేతలు. ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన క్రైస్తవ సోదరులు



ఊరుకుంద ఈరన్న స్వామి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్పకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## కౌతాళంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### ఊరుకుంద ఈరన్న స్వామి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప ..

**కౌతాళం(తెలుగోడు), జనవరి 1:** కౌతాళం మండలం కేంద్రంలోని ఊరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చెన్న బసప్ప స్వగృహంలో నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం నలుమూలల నుండి విచ్చేసిన పలువురు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉరుకుంద కొత్రేష్ గౌడ్ దమ్ములదిన్నె సర్పంచ్ రమేష్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ కురుగోడప్ప ఉరుకుంద సర్పంచ్ రవి, ఎరిగేరి మాజీ సర్పంచ్, చంద్రశేఖర్, కామవరం మాజీ సర్పంచ్ రంగస్వామి, బాపూరం వెంకట రెడ్డి, రౌడూర్ అలీ సాబ్ , కాత్రికి నాగరాజ్ , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఊరుకుంద ఈరన్న స్వామి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్పకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## చూడి ఉలిగయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తరలివచ్చిన కూటమి నాయకులు..

**కౌతాళం(తెలుగోడు), జనవరి 1:** మండలంలోని గోతులదొడ్డి గ్రామంలో చూడి ఉలిగయ్యకు టిడిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండి, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, రాష్ట్ర ప్రజలు కూటమి పాలనలో సుఖశాంతులతో ఉన్నారని, భవిషత్తులో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే కూటమి పాలన కొనసాగాలని దీనికి మనందరం తమ తమ గ్రామాలలో సేవలు అందించి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న సిద్దయ్య, మారెప్ప, హనుమంతు, లక్కే గోవిందు, యువ నాయకులు సతీష్ నాయుడు సురేష్ నాయుడు, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



పార్టీ నాయకులతో కలిసి నూతన సంవత్సరం వేడుకలను జరుపుకుంటున్న చూడి ఉలిగయ్య



చూడి ఉల్లిగయ్య, సురేష్ నాయుడు, సతీష్ నాయుడును సన్మానించిన టిడిపి నాయకులు

## చెన్న బసప్పకు శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్ రెహమాన్

**కౌతాళం(తెలుగోడు), జనవరి 1:** 2026 కొత్త సంవత్సరం సందర్భంగా కౌతాళం మండల కేంద్రంలోని ఊరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చెన్న బసప్ప నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె అబ్దుల్ రహమాన్ బసప్పకు సన్మానం చేశారు. టిడిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె అబ్దుల్ రహమాన్, మంజునాథ్ ఈ ఉమేష్ గౌడ్ , వై రామచంద్ర. భీమయ్య టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చెన్న బసప్పను సన్మానిస్తున్న టిడిపి నేత కె. అబ్దుల్ రహమాన్

# దువ్వూరులో నూతన సంవత్సర వేడుకలు



పట్టుబడ్డ వాహనాలు, కోడిపుంజులు

## కోడి పందాల స్థావరంపై దాడులు

ఇద్దరి అరెస్టు..

**రోళ్ల(తెలుగోడు), జనవరి 1:**
రోళ్ళ మండలం జి. ఎన్ పాళ్యం గ్రామ శివార్లలో గురువారం కోడి పందాల స్థావరంపై దాడులు జరిపినట్లు ఎస్ఐ గౌతమి తెలిపారు. మూడు పందెం కోళ్ళు, నాలుగు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకునట్లు ఎస్ఐ గౌతమి తెలిపారు. కోడి పందెం జూదమాడుతున్నట్లు సమాచారం అందడంతో స్థావరంపై దాడి చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నాలుగు మోటర్ సైకిల్ లు, మూడు కోడి పుంజులు ఇద్దరు వ్యక్తులు పట్టుకొని వారి నుండి 520 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌతమి తెలిపారు.



పిఏసిఎస్ పాలకమండలి సభ్యులను సన్మానించిన సిబ్బంది

## పిఏసిఎస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

సభ్యులను సన్మానించిన సిబ్బంది ..

**రోళ్ల(తెలుగోడు), జనవరి 1:**
స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దాసిరెడ్డి,ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష?, సింగల్ విండో డైరెక్టర్ భరత్,లను సీఈఓ హనుమంతరాయప్ప,సిబ్బంది తిప్పేస్వామి లు వారికి శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. నూతన సంవత్సర వేడుకలు సందఠరేగా కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క ృష?ప్ప,పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్లాస్ -1 కాంట్రాక్టర్ జయప్పను సన్మానించిన యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్

## గుండుమల జయప్పకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**రోళ్ల(తెలుగోడు), జనవరి 1:**
నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సోదరులు క్లాస్ -1 కాంట్రాక్టర్ గుండుమల జయప్ప జన్మదిన వేడుకలు బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు మధ్య ఘనంగా జరుపుకొన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన టిడిపి నాయకులు అయనను కలిసి జన్మదిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి శాలువా కప్పి మూలమాలతో ఘనంగా సన్మానించారు.

## కలెక్టర్ సిరికి ఎస్పీ శుభాకాంక్షలు

**ఆదోని(తెలుగోడు), జనవరి 1:**
జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరిని కలిసి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేశారు.



జిల్లా కలెక్టర్ సిరికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్

## అధికారులకు, నాయకులకు శుభాకాంక్షల వెల్లువ..

**దువ్వూరు(తెలుగోడు) జనవరి 1:**
దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీలో నూతన సంవత్సర సందడి నెలకొంది. మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ ఇంచార్జి పాపినేని రాంబాబు, వారి నివాసంలో గురువారం 2026 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా జరిగాయి.

**ఘనంగా సత్కరించిన పార్టీ శ్రేణులు**

ఉదయం నుండే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో కన్వీనర్ నివాసానికి తరలివచ్చారు. వెంకటరమణారెడ్డికి పూల బొకేలు అందజేసి, పూలమాలలు మరియు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందఠరేగా అందరి మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. దువ్వూరు ముఖ్య నాయకులు తాహిర్ హుస్సేన్, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, కారపురెడ్డి సంజీవరెడ్డి, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య, శెట్టి నాగరాజు యాదవ్ మరియు ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరం మండల ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యకర్తలందరూ ఐక్యమత్యంతో పార్టీ బలోపేతానికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు.



కేక్ కోస్తున్న నాయకులు, కార్యకర్తలు



టిడిపి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు, కార్యకర్తలు

# న్యూ ఇయర్ వేడుకల జోష్...

## డీసీసీబీ చైర్మన్‌కు అభినందనల వెల్లువ.. బద్వేల్ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు..

**బద్వేల్(తెలుగోడు), జనవరి 1:**
బద్వేల్ నియోజకవర్గంలో న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్ని అంటాయి. 2026 నూతన సంవత్సరం సందఠరేగా నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మంచూరు సూర్యనారాయణ రెడ్డి అభిమానులు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని వేకువ జామునుంచే పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కరచారం చేసి పూల మాలలు, బొకేలు, దుశ్యాలు వాళ్లతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అట్లూరు ,బద్వేల్, గోపవరం, బి కోడూరు, పోరుమామిళ్ల, కలసపాడు, కాసినాయన మండలాలలో తిరిగి తెలుగుదేశం పార్టీనీ బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానాన్ని జీవితంలో మరచిపోనన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివ ృద్ధికి బాటలు వేస్తానని తెలియజేశారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి చిన్నపాటి అసమ్మతులు తొలగిపోయేలా అందరికీ సముచిత స్థానం కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కార్యకర్తలు ముఖ్య నాయకులు నేతలు పాల్గొన్నారు.



డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు



అభిమానుల నడుమ కేక్ కోస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## భారీ గజమాలతో అభిమానాన్ని చాటుకున్న వైసీపీ శ్రేణులు ..

**బద్వేల్(తెలుగోడు), జనవరి 1:**
నూతన సంవత్సరం సందఠరేగా బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాధ రెడ్డి పోరుమామిళ్ల పట్టణం తన నివాసం నందు గురువారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే తమ అభిమాన నాయకుడికి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు, అభిమానులు ఘనంగా శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి భారీ సంఖ్యలో ఆయన అనుచరులు రావడంతో ఇంటి వద్ద పెద్ద సందడి వాతావరణం నెలకొంది. అంతకుముందు వైసిపి నాయకులు, అభిమానులు ఆయనకు భారీ గజమాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం రోజున తమకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సూర్తేతో రానున్న రోజుల్లో కూడా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు.



నియోజకవర్గ వైయస్సార్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాధ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



నియోజకవర్గ వైయస్సార్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాధ రెడిని గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు

# ఘనంగా పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ మూర్తి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు మంజు చరణ్..

**అగళి(తెలుగోడు), జనవరి 1 :**
హిందూపురం పార్లమెంట్ టిడిపి పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ బి శ్రీనివాస్ మూర్తి జన్మదిన వేడుకలను ఆయన స్వగ ృహంలో యువ నాయకులు మంజుచరణ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందఠరేగా శ్రీనివాస్ పేరుతో తయారు చేయించిన కేకును కట్ చేసి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అగళి మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఓ మంజునాథ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ మూర్తికి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఏపీఓ మంజునాథ్,యువ నాయకుడు మంజుచరణ్ లు మాట్లాడుతూ మండలంలోనే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజల మన్ననలు పొంది టిడిపి లో తిరుగులేని నాయకులుగా ఎదుగుతున్నారన్నారు. ఇటీవల పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ పదవి వరించిందని పార్టీ కోసం పనిచేయడానికి ఆయనకు దేవుడు శక్తిని ప్రసాదించాలని మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవడానికి ఆ దేవుడు ఆయనకు ఆయుష్షు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాన్ని కల్పించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మంజు చరణ్ వెంట ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ ఇరిగేపల్లి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌కు కేక్ తినిపిస్తున్న యువ నాయకుడు మంజు చరణ్,ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్





శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంజుచరణ్, ఇరిగేపల్లి గ్రామ యువకులు



పోలీసు అధికారులను సన్మానిస్తున్న మాజీ మండల అధ్యక్షుడు బోవిల్ల

## డి.ఎస్.పి , సీఐ, ఎస్సైలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మాజీ మండల అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి

**అట్లూరు(తెలుగోడు), జనవరి 1:**
మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య, గోపవరం ఎస్సై శ్రీకాంత్, అట్లూరు ఎస్సై నాగ కీర్తనను గురువారం మైదుకూరు డిఎస్పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, సీఐ కృష్ణయ్య, ఎస్సై శ్రీకాంత్, మహిళ ఎస్ఐ నాగ కీర్తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



పోలీసు అధికారులను సన్మానిస్తున్న మాజీ మండల అధ్యక్షుడు బోవిల్ల

## సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు డీసీసీబీ చైర్మన్ మంచూరు..

**బద్వేల్(తెలుగోడు), జనవరి 1:**
కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా క ృషి చేయాలని డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచురి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ను ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా పూలమాలలు దుశ్యాలువా బొకేలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను మంచూరు సూర్యనారాయణ రెడ్డి అభినందించారు. ప్రధానంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా ప్రణాళిక బద్దంగా అధికారులు అంతా క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా క ృషి చేస్తామన్నారు. కడప జిల్లా అభివ ృద్ధికి అలాగే బద్వేల్ నియోజకవర్గ అభివ ృద్ధికి కూడా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

## అనంతరాజు జన్మదిన వేడుకలకు ప్రత్యేక వాహనం

వీరాభిమాని వజీర్ షైక్ ..

**రోళ్ల(తెలుగోడు), జనవరి 1:**
జడ్పీటీసీ అనంతరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎం. రాయపురం పంచాయతీ వైకాపా నాయకులు వార్డ్ మెంబెర్ వజీర్ షైక్ అనంతరాజు ప్రతిమలతో కూడిన వాహనాన్ని ఏర్పాటు చేశారు. వాహనం పై జడ్పీటీసీ అనంతరాజు ఉన్నా స్టికర్ లను అమర్చి నూతన ఉత్తేజాన్ని నింపేలా చేశారు. జడ్పీటీసీ అనంతరాజుపై అభిమానాన్ని వజీర్ షైక్ నిరూపించుకొన్నారని నాయకులు చర్చించుకొన్నారు.






## నేటి పాలాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప..
మండల కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప..
జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్..
మైనార్టీ నాయకుడు ఏ షబ్బీర్ ..









**గుడిబండ(తెలుగోడు), జనవరి 1 :**
మండలంలోని అన్ని గ్రాయ పంచాయతీల్లో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి చేసే పాలాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలని సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్, మైనార్టీ నాయకుడు ఏ షబ్బీర్ తెలిపారు. మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడం, మడకశిరలో ఆర్డీవో కార్యాలయం ప్రారంభించడంతో ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని వారు కోరారు.

## న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్న నియాజ్ బాషా

**తాడిపత్రి(తెలుగోడు), జనవరి 1:**
తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానుల నడుమ గురువారం టీడీపీ సీనియర్ నాయకులు హీరాపురం నియాజ్ బాషా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పడమటిగేరి లోని ఎన్ఎస్.5 బీడీ పరిశ్రమలో తన కుమారుడు మహమ్మద్ ఖైసర్ నజీర్‌తో కేక్ కట్ చేయించారు. టీడీపీ నేతలు హీరాపురం నియాజ్ బాషాకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందరరేగా హీరాపురం నియాజ్ బాషా మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మీరు తలంచిన అన్ని కార్యములలో మీకు శుభాలు జరగాలని, మీ ఇంట్లో ఆనందంతో నిండి ఉండాలని, మీరు ఎప్పుడూ నవ్వుతూ ఉండాలని కోరుకుంటూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఏస్ దాన్ సాహెబ్, ఓబయ్య, నౌషాద్, మగులేే, షాజిద్ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న నియాజ్ బాషా తనయుడు మహమ్మద్ ఖైసర్ నజీర్


నియాజ్ బాషాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు

*మండల వైసీపీ నాయకులు...*
*సందడిగా విశ్వేశ్వర్ రెడ్డి స్వగృహం..*

**బెళుగుప్ప(తెలుగోడు), జనవరి 1:**
నూతన సంవత్సరం సందర్భంగా అనంతపురంలోని విశ్వేశ్వర్ రెడ్డి స్వగృహంలో సందడి వాతావరణం నెలకొంది. ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఐదు మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తో పాటు విశ్వేశ్వర్ రెడ్డి ఆత్మీయులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బెళుగుప్ప మండలం జడ్పీటిసి సభ్యులు మమతా త్రిలోక్ రెడ్డి, జిల్లా నాయకులు త్రిలోక్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు, మండల కన్వీనర్ మచ్చన్న, మాజీ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ దుద్దేకుంట రామాంజనేయులు, మండల నాయకులు కరుణాకర్, తగ్గుపర్తి ఎర్రి స్వామి, శ్రీనివాసులు నాయక్, ఆవులెన్న వేణుగోపాల్, శీర్పి గోపాల్, బాబు, ఇతర నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి పూల బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరికీ ఈ నూతన సంవత్సరంలో అన్ని శుభాలే జరగాలని ఆయన తెలియజేశారు.


మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైసీపీ జిల్లా నాయకులు


మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి నూతన శుభాకాంక్షలు తెలుపుతున్న వైసీపీ జిల్లా నాయకులు త్రిలోక్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు మండల కన్వీనర్ మచ్చన్న

## వైకాపా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేని కలిసిన జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధ

**గుత్తి(తెలుగోడు), జనవరి 1:**
నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురువారం గుత్తి మండలం సూర్య సింగనపల్లి గ్రామానికి చెందిన వైకాపా అనంతపురం జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధా యాదవ్ అనంతపురం జిల్లా వైకాపా అధ్యక్షులు మాజీ శాసనసభ సభ్యులు అనంత వెంకట్రామిరెడ్డిని మరియు గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2026 సంవత్సరంలో అందరూ సంపూర? ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని 2029 వ సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చూసేందుకు పార్టీ లో మరింత క్రియాశీలకంగా పనిచేసి జిల్లాలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తనవంతుగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి మరో మారు ముఖ్యమంత్రి చేసుకోవడం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి పేదలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని ఆమె ఆకాంక్షించారు.


అనంతపురంలో వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి, గుంతకల్లులో మధు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డిని కలిసి వైకాపా మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధ యాదవ్


రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు వివిధ శాఖల అధికారులు

# మంత్రి పయ్యావుల కేశవ్‌కు శుభాకాంక్షల వెల్లువ

### శుభాకాంక్షలు తెలిపిన బెళుగుప్ప మండలం నాయకులు..

**బెళుగుప్ప(తెలుగోడు), జనవరి 1 :**
నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్‌కి శుభాకాంక్షలు వెలువెత్తాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం దాకా ఉరవకొండ పట్టణంలోని మంత్రి కార్యాలయం, కౌకుంట్లలోని మంత్రి స్వగృహంలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, నాయకులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కూడా తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. ప్రజలకు ఆయుష్షు, ఆరోగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, నాయకులు, సామాన్య ప్రజలు ఉన్నారు.

మంత్రి పయ్యావుల కేశవ్‌ను గురువారం నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి స్వగ్రామమైన కౌకుంట్లలో బెళుగుప్ప మండలం నుంచి టీడీపీ నాయకులు, మండల అధికారులు పెద్ద ఎత్తున తరలివెళ్లి పుష్పగుచ్చాలు, ఫ్లవర్ బొకేలు, అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ మండల నాయకులతో ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష?, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరసాపురం ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, నాయకులు అంకంపల్లి తమ్మినేని పవన్, విరుపాపల్లి రాధాకృష?, త్రివేది నాయుడు, నక్కలపల్లి ప్రతాప్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలం తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, వీఆర్వోలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు


మంత్రి పయ్యావుల కేశవ్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు


రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

# జిల్లా ప్రజలకు, మీడియాకు, పోలీసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ..

**ఆదోని(తెలుగోడు), జనవరి 1:**
జిల్లా ప్రజలకు, మీడియాకు, పోలీసులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యువత నూతన సంవత్సర వేడుకలలో అత్యుత్సాహంతో రోడ్డు ప్రమాదాలకు గురికావద్దు అని పేర్కొన్నారు. అందరూ బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకోవాలని సూచన చేశారు. గురువారం రాత్రి కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీస్ కార్యాలయం, బి కొండారెడ్డి బురుజు వద్ద కేక్ కట్ చేసి పోలీసు అధికారులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ క్షేమంగా, సురక్షితంగా, సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష?మోహన్, కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, కర్నూల్ పట్టణ సిఐలు పాల్గొన్నారు.


కేక్ కోసి తినిపిస్తున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్


వైసిపి నాయకుడు వెన్నపూస వెంకట్రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు అభిమానులు

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**యాడికి(తెలుగోడు), జనవరి 1:**
నూతన సంవత్సరం సందర్భంగా యాడికిలో నాయకుల ఇళ్ల వద్ద సందడి వాతావరణం నెలకొంది. వైసిపి నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు, వైసీపీ నాయకుడు వెన్నపూస వెంకట్రాంరెడ్డి. వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు. టిడిపి మండల కన్వీనర్ గడియాల ఆదినారాయణ యాదవ్. ఇళ్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. టిడిపి పార్టీ ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు. నాయకులు కార్యకర్తలు అభిమానులు పూలమాలలు వేసి మిఠాయి తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ సంవత్సరము మీరు తలంచిన అన్ని కార్యములలో దిగ్విజయంసాధించాలని, ఆ భగవంతుని ఆశీర్వాదాలు మీ చెంత ఉండాలని ఆశిస్తున్నట్లు వారు కోరారు. నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో యాడికి ఎంపీటీసీలు నాగరాజు, వెంకటనాయుడు, చిక్కేపల్లి వైసీపీ నాయకుడు అశోక్ రెడ్డి, గుడిపాడు నాయకుడు రాముడు, వేములపాడు నాయకుడు సాంబశివుడు, రసూల్, వెంకటరాముడు, కోన ఉప్పలపాడు బాల గంగయ్య బాల నాగచైతు, భాస్కర్ రెడ్డి తదితరులు ఆయా నాయకులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.


టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్ ఇంటి వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు


వైసిపి నాయకుడు బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు అభిమానులు. వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నాయకులు

## వి బి జి రాంజీ కి రామ్ రామ్! కూటమికి మరణ శాసనం!

ఎంజిఎన్ఆర్ఇజిఎను అంచలంచలుగా రద్దు చేయడం కోసమే పేరు మార్పు,అని అందరూ అనుకున్నట్లుగానే ఎస్ బిఐ రీసెర్చ్ నివేదిక అదే నిజమని రుజువు చేసింది. ఈ నివేదిక ప్రకారం ఈ పథకం అమలు జరగాలంటే 7 ప్రామాణికాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. అందులో ముఖ్యమైనది జనాభా ప్రాతిపదిక,మరియు వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్యను బట్టి నిధులు కేటాయించడం. వీటి ప్రకారమే అయితే అతి తక్కువ వర్షపాతం కలిగి, అత్యంత వెనుకబడిన ప్రాంతాలు,వలసలు,ఆకలి చావులు సంభవిస్తున్న దక్షిణ భారత దేశంలోనే ఈ పథకం మొదటగా లేకుండా పోతుంది.



కుటుంబ నియంత్రణ పాటించిన దక్షిణ భారతదేశం ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్,తమిళనాడు రాష్ట్రాలు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉన్నది. ఉపాధి హామీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఎం జి ఎన్ఆర్ఈజీఏ కు కేటాయిస్తున్న బడ్జెట్ ప్రకారమే ఆంధ్రప్రదేశ్ దాదాపు 200 కోట్లు,తమిళనాడు 900 కోట్లు నష్టపోయే ప్రమాదం ఉన్నదని ఆ నివేదిక చెబుతున్నది. ప్రస్తుతం అమలు జరుపతల పెట్టిన విబి జి రామ్ జి పథకం ద్వారా నిధులు మరింత తగ్గిపోయే పరిస్థితులు దాపురిస్తాయి, ఇది మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్టు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చీలిపోయి గొంతులలోతు కష్టాల్లో ఉన్న తరుణంలో విబీజిరాంజీ పథకం ద్వారా 40% నిదులను భరించడంతోపాటు కేంద్ర నిధులు తగ్గిపోవడం అంటే ఈ రాష్ట్రంలో సమూలంగా ఈ పథకాన్ని ఎత్తివేయడమే. కూటమి ప్రభుత్వానికి మరణ శాసనమే. దేశంలోనే మొట్టమొదట కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా ఎంజీఎన్ఆర్ఇజిఎ పథకాన్ని ప్రారంభించారో అదే రాష్ట్రంలోనే ఈ పథకం దేశంలోనే మొట్టమొదటగా రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లు కనబడుతుంది. ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే వెతుక్కోమన్నది ఒకనాటి మాట,ఎక్కడ ప్రారంభించారో అక్కడే రద్దు చేయడమన్నది నేటి మాట. అందువల్ల ఈ చట్టాన్ని శాశ్వతంగా నిలుపుకోవాలంటే ప్రజలు తిరుగుబాటు చేయాలి. విద్యావంతులు,మేధావులు, సంఘసంస్కర్తలు, స్వఛ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు ముందు వరుసలో నిలబడాలి.

**– కెవి రమణ,**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
***"వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక"***
***అనంతపురం.***

# జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి..*
*మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ..*

**పుట్టపర్తి(తెలుగోడు), జనవరి 1:**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యసాయి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,ఈ నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివ ృద్ధి చెంది ప్రగతి పథంలో ముందుకు నడవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివ ృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా ప్రజలకు అందిస్తూ సుపరిపాలనకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు విద్యుత్ ఎస్ ఈ సంపత్ కుమార్, ఈ ఈ , డీఈ లు ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5జిల్లాస్థాయి వాలీబాల్,కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

**పెదకూరపాడు(తెలుగోడు), జనవరి 1:**
ఈనెల 2,3 తేదీలలో జిల్లాస్థాయి వాలీబాల్,కబడ్డీ, షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జొన్న చైతన్య సమితి స్వఛరేద సంస్థ ప్రతినిధులు వెలితోటి అనిల్ కుమార్, తుళ్లూరి సాంబశివరావు తెలిపారు. మై భారత్,గుంటూరు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము సౌజన్యముతో జన చైతన్య సమితి స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 2 వ తేదీ నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు వారు వివరించారు.పెదకూరపాడులోని జన చైతన్య సమితి స్వఛరేద సంస్థ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ పెదకూరపాడు లోని జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు జరుగుతాయని వారు వివరించారు.ఈపోటీలలో 16 నుండి 29 సంవత్సరాలలోపు యువతి, యువకులు పాల్గొనవచ్చని వారు వివరించారు.కబడ్డీ, వాలీబాల్,షటిల్ బ్యాడ్మింటన్, పరుగుపందెం,షాట్‌పుట్, లాంగ్ జంప్ పోటీలను నిర్వహించనునట్లు వారు తెలిపారు.జిల్లాస్థాయి క్రీడా పోటీలలో విజేతలకు కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్లతో పాటు షీల్డ్ బహుకరించనున్నట్లు వారు వివరించారు.

# అందరం కలసి మెరుగైన సమాజం కోసం కృషి చేద్దాం

**విజయవాడ(తెలుగోడు), జనవరి 1:**
నూతన సంవత్సరంలో మనమందరం కలిసి మెరుగైన సమాజం కోసం క ృషి చేద్దామని, ఇందుకు అందరూ కలిసి మంచి నిర్ణయం తీసుకుందామని ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్పోర్ట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ ఛైర్మన్ బాణా నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులతో ప్రేమపూర్వకంగా కరాచలం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వారందరినీ ఆప్యాయతగా పలకరించి వారికి గౌరవ అధ్యక్షులు,జిల్లా సమాచార హక్కుజిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొట్టేగంటి నబి రసూల్, బాణా యూత్ ద్వారా తేనేటి విందు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్కరి కుటుంబంలోనీ అందరికీ దైవానుగ్రహం, దేశభక్తి సంపూర?ంగా లభించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని సూచించారు

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**విజయవాడ(తెలుగోడు), జనవరి 1:**
సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలిపారు. పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ లో గురువారం నూతన సంవత్సరం సందఠరేగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా సంచాలకులు కే. విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన క ృత్రిమ మేథ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా గా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్ లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త



విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువకాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలియజేశారు.





కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సభ్యులు. మంత్రికి స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

# నెట్టికంటి ఆంజనేయ స్వామి సేవలో మంత్రి కేశవ్ కుటుంబం

## పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ పాలకమండలి సభ్యులు అర్చకులు..

**బెళుగుప్ప(తెలుగోడు), జనవరి 1:**
నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకొని గురువారం ఉదయం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో పూర?కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్కు తీర్థప్రసాదాలు అందించి సన్మానించారు...








కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సభ్యులు

# గుత్తిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**గుత్తి(తెలుగోడు), జనవరి 1:**
మండల పరిధిలోని గుత్తి గుత్తి ఆర్ఎస్‌తో పాటు వివిధ గ్రామాల్లో గురువారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ స్వగ ృహమునందు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసే సంబరాలు జరుపుకున్నారు. అందులో భాగంగానే గుత్తి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బి గ ృహము నందు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వైసీపీ సీనియర్ నాయకులు గుత్తి మాజీ ఎంపీపీ కొనా మురళీధర్ రెడ్డి స్వగ ృహం నందు సైతం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు మురళీధర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సర వేడుకల సందఠరేగా బుధవారం అర్ధరాత్రి పట్టణానికి చెందిన పలువురు యువకులు గాంధీజీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు పెద్ద ఎత్తున బాల సంచారం పేర్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.



కొత్తపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణ

అందులో భాగంగానే పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం అయ్యప్ప స్వామి ఆలయంలోనూ పట్టణ శివారులోని బాటసంకల్పం ఆలయంలోనూ కోట మీద వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోనూ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి నూతన సంవత్సర వేడుకల సందఠరేగా ముక్కులు చెల్లించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం నూతన సంవత్సరం సందఠరేగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.





గుత్తి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బి స్వగృహంలో నూతన సంవత్సరం వేడుకలు హాజరైన వైసీపీ నాయకులు కార్యకర్తలు టిడిపి రాష్ట్ర నాయకులు వెంకటశివుడు యాదవ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం

## హిందూ సమ్మేళనంలో వక్తలు..

**అనంతపురం రూరల్(తెలుగోడు), జనవరి 1:**
భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందూ సంస్కృతి అని, అందుకే స్వామి వివేకానంద హిందువుగా జీవించు హిందువుగా గర్వించు అని ప్రపంచానికి చాటిచెప్పారని వక్తలు అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా అనంతపురం నగరంలోని నాయక్ నగర్ మారమ్మ దేవాలయంలో హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మికవేత్త ఆలూరు లక్ష్మీకాంత్ శర్మ, నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి, శ్రీమతి పూజారి చంద్రీబాయ్ , ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత సంపర్క ప్రముఖ్ ఆలూరు రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతిరోజు ఆచారాలను పాటించి జీవితాన్ని అర్థవంతంగా జీవించాలన్నారు., ు దేశ







సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు

ప్రగతికి స్త్రీ శక్తి ఎంతో ముఖ్యమని కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడానికి స్త్రీ పాత్ర ఎంతో విశిష్టమైందన్నారు. నవ సమాజాన్ని నిర్మించడానికి స్త్రీయే ప్రధాన కారణం అని తెలిపారు. పంచ పరివర్తనకు సంబంధించి దేశీయ వస్తువులను వాడాలని, హిందువుల ఐక్యతను చాటాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని, సోదరభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు: భాస్కర్ నాయక్, ఆంజనేయులు, హేమంత్, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.





నగరంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న వక్తలు. పాల్గొన్న హిందూ బంధువులు



ఏజీటీయుపిఎస్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# గాండ్ల కులస్తులు విద్యాపరంగా ఎదగాలి

*అన్ని రంగాల్లో గాండ్ల కులస్తులు రాణించాలి..*
*ఘనంగా ఏజీటీయుపిఎస్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ..*
*సిఐడి సిఐ శివ ప్రసాద్, సీఐ వెంకటేశ్వర్లు..*

**అనంతపురం రూరల్(తెలుగోడు), జనవరి 1:**
గాండ్ల కుల సామాజిక వర్గీయుల పిల్లలు విద్యాపరంగా ఎదగాలని, అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు తగిన సహాయ సహకారాలు అందించాలని ముఖ్య అతిథి సిఐడి విభాగం (కర్నూల్) సీఐ శివ ప్రసాద్ ఆకాంక్షించారు. అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్) సంక్షేమ సంఘం 2026 నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. గురువారం సాయంత్రం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్లో నిర్వహించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఏ జి టి యు పి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చిగిచెర్ల నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందఠరేగా జరిగిన సభలో ముఖ్య అతిథి శివప్రసాద్ మాట్లాడుతూ, విద్య ద్వారానే ప్రతి ఒక్కరి జీవితాలు బాగుపడతాయని, విద్యావంతులు ఉన్న కుటుంబాల్లో మెరుగైన జీవన విధానాన్ని అలవర్చుకోవడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి, కులాభివ ృద్ధికి ఇతోధికంగా తోడ్పడవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఉన్నత విద్యావంతులుగానూ , రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో గాండ్ల కులస్తులు ఎదుగుతూ భావితరాలకు చేయూతనివ్వాలని, సూచించారు. మరో ముఖ్య అతిథి అనంతపురం వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గాండ్ల సామాజిక వర్గీయులు ఉన్నత స్థానాల్లో ఉండడం హర్షనీయమని, భవిష్యత్తు తరాల పిల్లలు అన్ని రంగాల్లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్ విద్యార్థులకు చేయూతనివ్వడానికి తగిన సహకారం అందిస్తామని చెప్పడం హర్షనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన చిగిచెర్ల నాగరాజు మాట్లాడుతూ గాండ్ల సామాజిక వర్గీయుల అభ్యున్నతే లక్ష్యంగా ఏ జి టి యు పి ఎస్ ఎస్ పని చేస్తుందన్నారు. ఏడాదిన్నర క్రితం రాష్ట్రస్థాయిలో వాకాటి హరికృష్ణ రాష్ట్ర అధ్యక్షులుగా ఆవిఠర్భవించిన ఈ సంఘం రాష్ట్రస్థాయిలో దినదిన ప్రవర్తమానం అవుతోందని, గాండ్ల కులస్తులను సమైక్య పరుచుకుంటూ ముందుకు సాగడమే తమ సంఘం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా విచ్చేసిన అఖిల గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెరవలి రాము మాట్లాడుతూ గాండ్ల కులస్తులు సమాజంలో వెనకబడి ఉన్నారని, మన కుల ఔన్నత్యాన్ని చాటడానికి నిరంతరం ఐక్యంగా ఉద్యమించడం అవసరమన్నారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా గాండ్లకుల సంక్షేమానికి అభివ ృద్ధికి క ృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జి టి యు పి ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరవలి రమేష్, కోశాధికారి ఎస్ సూర్యనారాయణ, విద్యుత్ శాఖ డి ఈ బచ్చు రమణమూర్తి, గాండ్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు, కోశాధికారి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గంగాధర్, జిల్లా మహిళా విభాగం నాయకురాలు లలితమ్మ, ప్రభుత్వ సరోజన ఆస్పత్రి రిటైర్డ్ ఆర్ఎంవో డాక్టర్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రెడ్డయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ నాగభూషణ, ఏ జి టి యు పి ఎస్ ఎస్ మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి కె.విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ.నరసింహుడు, మాజీ ప్రధాన కార్యదర్శి గవ్వల రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేపీ కుమార్, లెక్చరర్ రవికుమార్, ఏ జి టి యు పి ఎస్ ఎస్ కార్యవర్గ సభ్యులు, గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బడుగుల సంక్షేమ నామ సంవత్సర మొదలైంది

*సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య..*

**విజయవాడ(తెలుగోడు), జనవరి 1:**
రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలుతోపాటు బడుగుల కొరకు ఉపాధి, అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని, ఈ మేరకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 4,400 మంది ఎస్సీ కులాల



లబ్ధిదారులకు 63 కోట్ల 26 లక్షల 50 వేలు విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య తెలిపారు. గురువారం గురునానక్ కాలనీ లోని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్రంలోని దాదాపు 56 ఎస్సీ ఉపకులాల కోసం, వారి జీవనోపాధి కోసం ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు సబ్సిడీతో లక్ష రూపాయల నుంచి 3 లక్షల వరకు ఉపాధి నిమిత్తం రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్యాసింజర్ ఆటోలు, ఫుట్వేర్ బిజినెస్ , బేకరీ దుకాణాలు, మొబైల్ షాపులు, టిఫిన్ సెంటర్లు, ఫుడ్ స్టాల్స్, ఆర్గానిక్ ఉత్పత్తులు, బిస్కెట్ తయారీ, జీడిపప్పు వ్యాపారం, డైరీ యూనిట్లు, ఇటుక బట్టీలు వంటి 56 యూనిట్లును ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాల వారీగా లబ్దిదారుల ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు గత ప్రభుత్వాల కాలంలో రుణాలు తీసుకొని వడ్డీ భారం మోయలేక ఇబ్బందులు పడుతున్న 11, 478 మంది ఎస్సీ కులాల లబ్ధిదారులకు వడ్డీ భారాన్ని రద్దు చేస్తూ జీవో విడుదల చేశారని తెలియజేశారు. గతంలో రాష్ట్రంలో సంక్షేమం అనే పదం వినిపించేది కాదని, సంక్షేమ బోర్డు కనిపించేదీ కాదని అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా బడుగుల పట్ల ప్రభుత్వం తన బాధ్యతను చాటుకుందని చెప్పారు. కేవలం పెదాల మీద ఎస్సీ, ఎస్టీ, బీసీ అనే పదాలను వల్లె వేయకుండా ఆచరణలో ఉపాధి అవకాశాల మెరుగు కోసం క ృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రింది కులాల వారు రప్పా రప్పా పార్టీతో అప్రమత్తంగా ఉండాలని, కత్తులు, గొడ్డళ్లు పట్టుకొని తిరిగితే నష్టపోయేది బడుగులే అని హితవు చెప్పారు.

# ఇంద్రకీలాద్రిపై శ్రీ అమ్మవారిని దర్శించుకున్న సీఎంఓ సెక్రటరీ రాజమౌళి

**విజయవాడ(తెలుగోడు), జనవరి 1:**
ముఖ్యమంత్రి కార్యదర్శి ఏ.వి. రాజమౌళి గురువారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఆయనకు దేవస్థాన చైర్మన్ బొర్రా రాధాకృష్ణగాంధీ) మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. సీన నాయక్ (స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్) ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజమౌళి గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేయగా, చైర్మన్ మరియు ఈఓ కలిసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

*సియం ఎ.రేవంత్ రెడ్డి*

**విజయవాడ(తెలుగోడు), జనవరి 1:**
జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన ద ృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బ ృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందఠరేలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ముఖ్యమంత్రిని కోరగా, ఆయన పై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్హూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గ ృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బ ృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.

# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

*తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు..*

**అమరాపురం(తెలుగోడు), జనవరి 1:**
మడకశిర నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మడకశిర ఎమ్మెల్యే , సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, వి. అగ్రహారం క్లస్టర్ కో కన్వీనర్ నవీన్ కుమార్, మద్దనకుంట రవి, విరూప సముద్రం మంజునాథ్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మడకశిర ఎమ్మెల్యే, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి శాలువాలు పూలమాలలతో సన్మానం చేశారు. శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అమరాపురం నాయకులు


మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వెళ్లిన అమరాపురం దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు


దేశం సీనియర్ నాయకుడు కె. ఎన్. ఎం. సురేష్ కుమార్ యాదవ్ గజమాలతో సన్మానం. అభిమానులు నాయకులు కార్యకర్తలు

# దేశం నేత కేఎన్ఎమ్ సురేష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**అమరాపురం(తెలుగోడు) జనవరి 1.**
అమరాపురం మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ రత్నమ్మ నరసింహమూర్తి కుమారుడు శివ కుమార్ యాదవ్ తమ్ముడు కె. సురేష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఘనంగా అభిమానులు, నాయకుల మధ్య జరుపుకున్నారు. మాజీ ఎంపీపీ. మీనాక్షి రామిరెడ్డి, చిత్ర శేఖర్ యాదవ్ ,వీరాపురం బాబు ,కొత్తూరు రాజా, మంజు, జాకీర్, శివన్న, డ్రైవర్ శివ, నాగరాజు, తంబి, పుల్లికుంట రాజు, దాదు, పులికుంట కాంతప్ప, రంగప్ప, మాలప్ప,,అభిమానులు,, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. కేక్ కట్ చేసి, అభిమానులకు అందజేశారు.. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.


సురేష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సీనియర్ నాయకుడు చిత్ర శేఖర్ యాదవ్,అభిమానులు

# నేటి పాలాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయండి

*మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న*
*సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,*
*ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ..*
*మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్*





**రొళ్ల(తెలుగోడు), జనవరి 1 :**
మండలంలోని అన్ని పంచాయతీ కేంద్రాల్లో శుక్రవారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామక ృష?, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రే గౌడ్ కోరారు. మడకశిర నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మడకశిరకు రెవిన్యూ డివిజన్ మంజూరు కొరకు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ గుండుమల తిప్పేస్వామి ప్రజల కోరిక మేరకు రెవిన్యూ డివిజన్ మంజూరు కోరుతూ వినతి పత్రం ఇచ్చారని అందుకు స్పందించిన ముఖ్యమంత్రి తక్షణం స్పందించి మంజూరు చేసి ప్రారంభోత్సవం కూడా చేసిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు రొళ్ల మండల పరిధిలోని అన్నీ సచివాలయ కేంద్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ కి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల తిప్పేస్వామికి క ృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రం సింగల్ విండో కార్యాలయంలో పాలాభిషేకం కార్యక్రమానికి కూటమి నాయకులు ప్రజలు అందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.





# ముదిగుబ్బలో నూతన సంవత్సర సంబరాలు

## మనోహర్‌కు శుభాకాంక్షల వెల్లువ.. ప్రజల అభిమానం, కార్యకర్తల ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం.. స్పందించిన తుమ్మల మనోహర్.. ముదిగుబ్బ రాజకీయ వేదికపై సంబరాల సందడి.. టిడీపీ శ్రేణుల్లో హర్షాతిరేకం.. తరలివచ్చిన టీడీపీ క్యాడర్.. తెలుగోడు దినపతిక క్యాలెండర్ ఆవిష్కరణ..

**ముదిగుబ్బ(తెలుగోడు), జనవరి 1:**
నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్‌కు మండల వ్యాప్తంగా ఉన్న 25 పంచాయతీల పరిధిలోని గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పంచాయతీ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మనోహర్‌కు శాలువాలు కప్పి, పూలహారాలు వేసి, పూల బొకేలు అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది కూడా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మహిళా మండలి సభ్యులు ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించి, కేక్ కోసి తుమ్మల మనోహర్‌కు తినిపిస్తూ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.... కార్యకర్తల అండతోనే పార్టీ మరింత బలోపేతం అవుతోందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం పని చేస్తానని అన్నారు.

**తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ..**
ముదిగుబ్బలో తెలుగోడు దినపత్రిక క్యాలెండర్‌ను తుమ్మల మనోహర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కొద్ది కాలంలోనే తెలుగోడు దినపత్రిక ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోందని, దశాబ్దాలుగా వెలువడుతున్న పత్రికలతో పోటీ పడే స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. సున్నితమైన పదాలతో, నిక్కచ్చితంగా, నిజాయితీగా ప్రజలకు సమాచారం అందించడమే తెలుగోడు ప్రత్యేకత అని కొనియాడారు.


తెలుగోడు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు


మనోహర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి మహిళా మండలి సభ్యులు

ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ యోగివేమన జలాశయం అధ్యక్షులు గోడి జయప్రకాష్ నాయుడు, టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, మలకవేముల బండి మల్లికార్జున, మదాసు గంగాద్రి, సానేవారిపల్లి సూర్యనారాయణ, ఎన్ఎస్పీ కొట్టాల చంద్ర, ఒడికింద తండా శంకర్ నాయక్, మద్దనగారపల్లి ఆర్డీటీ నరసింహులు, ఏబీ పల్లి తండా శ్రీనివాసులు నాయక్, ఇందుకూరు రాజారెడ్డి, దొరిగిల్లు శంకర్, మర్తాడు రామ్మోహన్, ఎర్రగుంటపల్లి భాను, సునీల్, ప్రభాకర్, కొడవాండ్లపల్లి ప్రభాకర్, కుమార్, చిత్రవారిపల్లి శివ, ఈదులపల్లి రమణారెడ్డి, బండ్లపల్లి శంకర్, గాండ్లవారిపల్లి బాలు, సోము, కొట్టాల బయన్న, సిద్ధన్నగారిపల్లి నారాయణస్వామి, పిసిరేవు గుర్రప్ప, గుంజేపల్లి నరేంద్ర, స్టూడియో అశోక్, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు. మండల మహిళా అధ్యక్షురాలు బి. రాధమ్మ, జ్యోతి, గోపాల్, అబ్దుల్ రజాక్, నరసింహులు, చంద్ర, అన్నమనేని చరణ్, రవి, నాయుడు, అమర కేశవ, సంకేపల్లి విషు?, అంజి, మంగలమడక గంగాధర్, ఉప్పలపాడు వెంకటనారాయణ, కొలసాని చంద్ర, గోర్తి నంద, చిప్పలమడుగు నరేష్, నారాయణస్వామి, టిఎన్ పాలెం రాఘవ ఆకుతోటపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.


మలకవేముల, పెద్దన్నగారిపల్లి గ్రామ నాయకులతో మనోహర్. మండల తెలుగు యువతతో మనోహర్

# ఎమ్మెల్యే, ఎంపి, మాజీ ఎమ్మెల్సీ, పిఏసిఎస్ చైర్మన్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మండల నాయకులు..

**రోళ్ల(తెలుగోడు), జనవరి 1 :**
మడకశిర పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును ఎంపి పార్థసారథి, పి ఎ సి ఎస్ చైర్మన్ కేశవరెడ్డిని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు, ప్రజలు గురువారం మర్యాద పూర్వకంగా కలసి నూతన ఆంగ్ల సంవత్సరం 2026 పురస్కరించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఇరువురికి పూలమాలలు గజమాలలు, బొకే లు అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ భరత్, క్లస్టర్ కో కన్వీనర్ మారుతీ,యువ నాయకులు ఆనంద్,యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, వైస్ సర్పంచ్ రాజు, టి ఎన్ టి యూ సి ప్రధాన కార్యదర్శి ఉమేష్,పంచాయతీ కమిటీ అధ్యక్షులు నాగేంద్ర,నాయకులు రేవన్న,తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును సన్మానించిన మండల టీడీపీ నాయకులు


మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ తిప్పేస్వామి, ఎంపీ పార్థసారథి, పిఏసిఎస్ చైర్మన్ కేశవరెడ్డిని సన్మానించిన మండల టిడిపి నాయకులు

# ఘనంగా జడ్పీటీసీ ఆనంతరాజు జన్మదిన వేడుకలు

## గజమాలతో సత్కారించిన నాయకులు అభిమానులు ..

**రోళ్ల, (తెలుగోడు )జనవరి 1 :**
నియోజకవర్గ వక్కలిగా సంఘం అధ్యక్షులు రోళ్ల జడ్పిటిసి ఆనంతరాజు జన్మదిన వేడుకలను గురువారం వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. నియోజక వ్యాప్తంగా ఉన్న ఆనంతరాజు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు గురువారం ఉదయంనుంచినే ఆనంతరాజు వద్దకు చేరుకొని అనంతరాజుతో కలిసి జన్మదిన వేడుకలతోపాటు, నూతన సంవత్సరవేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా మడకశిర మండలం లోని తులసిదామా వ ృద్ధాశ్రమంలో వ ృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నీటి వసతి కల్పించడానికి సింటెక్స్ ను అనంతరాజు అందించారు. అనంతరం అక్కడి నుంచి గుడిబండ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. అక్కడి నుంచి రోళ్ల కు చేరుకొన్న అనంతరాజు కు అభిమానులు పెద్ద ఎత్తున పండ్లు పూలతో చేసిన గజ మాలను అనంతరాజు కు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈసందర్భంగా వైయస్సార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అదేవిదంగా ఎం. రాయపురం లో వార్డ్ మెంబెర్ వజీర్ షైక్ ఏర్పాటు చేసిన కేక్ ను అనంతరాజు కట్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి అనంతరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ నా పైన ఇంత ప్రేమభిమానం చూపి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక సంఖ్యలో అభిమానులు ఈ వేడుకలు జరపడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప,మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి, స్టూడియో శ్రీనివాస్, నియోజకవర్గ జె సి ఎస్ కన్వీనర్ నాగేంద్ర,న్యాయవాది రంగనాథ్, కాంతారాజు,నాగేష్ గోవిందరాజు, సర్పంచ్ ప్రకాష్ ఉపసర్పంచ్ రవికుమార్ రాజు నాయకులు రవికుమార్, ఎరగుంటేశ్వర,ఈరన్న,శివకుమార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


గజమాలతో జడ్పిటిసి అనంతరాజును సన్మానిస్తున్న అభిమానులు


లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న జడ్పిటిసి అనంతరాజు


అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ అనంతరాజు


వృద్ధాశ్రమానికి సింటెక్స్ అందిస్తున్న జడ్పిటిసి అనంతరాజు. వృద్ధులకు అన్నదానం చేస్తున్న జడ్పిటిసి అనంతరాజు. జడ్పిటిసి అనంతరాజును సన్మానిస్తున్న మడకశిర మండలం వైకాపా నాయకులు

# సంక్రాంతి బరిలో అనగనగా ఒకరాజు




అందరూ ఆదరించాలన్న నవీన్ పోలిశెట్టి
'సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించే మా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం' అని కథానాయకుడు నవీన్ పొలిశెట్టి అన్నారు. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామనుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదలవుతున్న అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది' అన్నారు. 'ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరించాలని కోరుతున్నా' అంది నటి మీనాక్షి చౌదరి.

# సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా




కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.

# సైకలాజికల్ హారర్‌మూవీ




నవీన్ చంద్ర, దివ్య పిళ్ళై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబోతుందని, దివ్య పి÷-లళై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్పబోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.'హనీ' సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హారర్ సినిమాలకి కరెక్ట్ సీజన్‌లో ఈ సినిమా రావడంతో మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

# నా ఫెయిల్యూర్ కోరుకుంటున్నారు



సంక్రాంతి బరిలో నిలవనున్న 'ది రాజాసాబ్' ప్రచారంలో మారుతి బిజీగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ హారర్ కామెడీ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మారుతి ఒక ఆసక్తికర ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'మీరు విజయం సాధించకూడదని కొందరు కోరుకుంటున్నారు. ఈ సినిమాకు కూడా ఆదరణ రాకూడదని అనుకుంటున్నారు. వాళ్లు అలా ఎందుకు ఆలోచిస్తున్నారు' అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తున్నారని అన్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారు. పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకోవచ్చు. ఈర్ష్య, అసూయ మానవ నైజం. నేను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతోనే అలా అనుకుంటారు. నేను ఇప్పుడు చిన్న సినిమాల ఈవెంట్లకు వెళ్తున్నాను. ఒకవేళ నాకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ల భయం. వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారు కానీ.. నేను అలా ఆలోచించేవాడిని కాదు. ఈసారి కథ చెబుదామని నా దగ్గరకు వస్తే నేను పట్టించుకోనేమో.. అదే ఫెయిల్ అయితే మనల్ని చూస్తాడని వాళ్లు అనుకుంటున్నారని మారుతి అన్నారు. 'ది రాజాసాబ్' తర్వాత చిన్న సినిమా తీయాలనుకుంటే తీస్తాను. చాలా కథలు ఉన్నాయి. అగ్ర నటుడితో తీశాను కదా.. అన్నీ ఆ స్థాయిలోనే తెరకెక్కించాలి అనే కోరికలు లేవు. నాకు కథ ముఖ్యం. ఏ హీరో సెట్ అవుతారు అనుకుంటే ఆయనతో తీస్తాను. ఎప్పుడూ పని ఉండాలని మాత్రం కోరుకుంటానని చెప్పారు......
..............................................

# స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల



ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి - సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.